ఆఫీసులో తరగని పైళ్లతో కుస్తీపడుతున్న 'శంకరం' తనకోసం మెవరో వచ్చారనగానే విసుక్కుంటూ బైటకువచ్చి 'మధు'ను చూసేటప్పటికి నుక్కిరిబిక్కిరయ్యాడు. సంతోషంతో యేం మాట్లాడాలో తోచలేదు. అవునుమరి యెప్పుడో చిన్నప్పుడు గోళీకాయలూ, బెచ్చాలాటా, దాగుడుమూతలూ ఆడుకొంటూ క్షణమైనా విడని స్నేహితులు, మధ్యలో విడిపోయి నిండా పదేళ్ల తర్వాత హైదరాబాద్‌లో కలుసుకొని, మళ్లీ యీ రోజున సంవత్సరం తర్వాత హఠాత్తుగా కలుసుకొంటే యెవరికి సంతోషంగా వుండదు.

ఎట్లాగో బ్రతిమిలాడి ఆఫీసర్ దగ్గర పర్మిషన్ తీసుకొని స్నేహితుడితోసహా బైటపడ్డాడు శంకరం. ఇద్దరూ మౌనంగా హోటల్‌వైపు దారితీశారు. ఏం మాట్లాడాలో యెవరికీ తోచలేదు. కొంతసేపటికి శంకరమే 'ఏరా మధూ! ఏమిటి యిట్లా అనుకోకుండా వచ్చిపడ్డావ్! ఉత్తరమైనా రాయలేదేం? అంతా బాగున్నారా? అసలు నువ్విక్కడి కెందుకొచ్చినట్లు?" అని ప్రశ్నలవర్షం కురిపించాడు కావలసినవాటికి ఆర్థరిచ్చి.

'అవునురా బాబూ! అనుకోకుండా అమాంతం అయిల్దేరి రావలసిన అవసరం వచ్చింది. ఇక్కడ ఒక సంబంధం వుందంటే చూసి, ఖాయం చేసుకుపోదామని వచ్చాను' అన్నాడు మధు.

'కంగ్రాట్యులేషన్స్ మధూ! అయితే పిల్లను చూసుకోవటానికొచ్చావన్నమాట! శేష్! ఒక్కడివే వచ్చావా? లేక.....'

'లేదురా చిట్టీ. పిల్లను చూడటానికి కాదు—పిల్లాడిని చూడటానికే — మా శారదకు —ఒక్కడినే వచ్చాను' అన్నాడు మధు నవ్వుతూ.

ఈ మాటలను వింటూంటే శంకరం నీరుకారిపోయాడు. ముఖం వెలవెలపోయింది! 'శారదపెళ్లి' అనగానే అతనికి పుట్టెడు దుఃఖం ముంచుకొచ్చింది. అయినా ఆపుకొన్నాడు. లేకపోతే మధు యేమనుకుంటాడు!

మధు మళ్లీ మొదలెట్టాడు. "కుర్రాడు బుద్ధిమంతుడేనట! యేదో మంచి ఉద్యోగమే చేస్తున్నాడు — ఈడూ — జోడూ కూడా కుదిరింది. మా శారదకు అన్నివిధాలా తగినవాడేనని నా అభిప్రాయం. అయినా యెందుకైనా మంచిది. నువ్వు కూడా అతన్నొక్కసారి చూసి మా శారదకు తగినవాడో కాదో చెప్పరాదూ!"

శంకరానికి మధును నమిలిమింగెయ్యాలన్నంత కోపం వచ్చింది. 'దుర్మార్గుడు! మిత్రద్రోహీ! నేను శారదను మనసారా ప్రేమించానే! ఏ రాత్రీ అమెను తలచుకోకుండా నిద్రపోనే! శారద మరెవ్వరికీ లభ్యంకాదనీ, శారద నా సొత్తేనని యింతకాలమూ అనుకొంటూ, శారదమీదే అన్ని ఆశలు పెట్టుకొని బ్రతుకుతున్నానే! అటువంటప్పుడు నా శారదకు మరొక సంబంధాన్ని చూడటమే కాకుండా ఆ వెధవని తను కూడా చూసి శారదకు తగునో—తగడో అని తన అభిప్రాయాన్ని చెప్పాలట! ఎంత కుటిలబుద్ధి! వీడి కెంత గర్వం! వాడేదో మంచి ఉద్యోగమే చేస్తున్నాడట! శారదకూ వాడికీ యీడూజోడూకూడా సరిపోతుందట! అంటే తను చేసేది సన్నాసి వుద్యోగమనీ—తను శారదకు తగనివాడిననేగా అర్థం. తన నెంత అవమాన పర్చాడు. ఛీ.....ఛీ, ఇటువంటివాడా తన స్నేహితుడు" అనుకొంటూ కాఫీతోపాటు కోపాన్ని కూడా దిగమింగటానికి ప్రయత్నంచేస్తున్నాడు శంకరం.

ఇద్దరూ మౌనంగా బైటకు వచ్చారు. అంతకు ముందువరకూ మధును తన యింటికి తీసుకెళ్దామనుకొన్నవాడల్లా ఆ మిత్రద్రోహిని తన యింటికి రమ్మనమంటానికి శంకరమనస్సొప్పుకోలేదు. ఇద్దరూ యేదో ఫిచ్చాపాటీ మాట్లాడుకొంటూ సాయంత్రం దాకా తిరిగారు. మధును చూస్తుంటే శంకరానికి ఒళ్లు మండుతోంది. అయినా బైటికి యేమాత్రమూ కనపడనీయకుండా మధుతోపాటునవ్వుతూ-ప్రేలుతూ-మనస్సులో మాత్రం యేడుస్తూ, మధును కసిదీరా తిట్టుకుంటూ తిరిగాడు. బాగా చీకటిపడ్డాక మధు 'శంకరం నాకోసం మాపిన్ని ఎదురు చూస్తూంటుంది—చాలా విషయాలు మాట్లాడుకోవాలి. రేపు తప్పకుండా ఆ కుర్రవాడిని నీకు చూపిస్తాను. రేపు సాయంత్రం మీ ఆఫీసుకు వస్తాను. రెడీగావుండూ!

> ఆతడు—నేనొక అమ్మాయిని వివాహం చేసుకోవాలనుకొంటున్నాను. నీ ఉద్దేశ్యం ఏమిటి?
>
> ఆమె—నన్నడిగితే మహా భాగంటాను.
>
> —పార్సీ ఓంప్రకాష్ (జడ్ చర్ల)

బై.....బై" అంటూ వెళ్లిపోయాడు.

శంకరం కాళ్లీడ్చుకొంటూ యింటిదారి పట్టాడు.

* * *

ఆ రాత్రి నిద్రపట్టక పక్కమీద అటూ యిటూ దొర్లుతున్న శంకరం ఆలోచనలు సంవత్సరం వెనుకకు పోయాయి.

అప్పుడు శంకరం హైదరాబాద్‌లో వున్నాడు.

"ఏమండీ మీది బెజవాడ కదూ?"

కాఫీ తాగుతున్న శంకరం ఎదుటి వ్యక్తి ఆ ప్రశ్న తననే అడుగుతున్నాడని గ్రహించి 'అవునండీ' అన్నాడు.

"మీ పేరు?"

"శంకర్రావు"

ఆ వ్యక్తి కాస్సేపు యేదో ఆలోచించి, శంకరాన్ని రెండు నిముషాలు పరకాయించిచూసి, మనస్సులో యేదో గొణుక్కొని, "నీ పేరు శంకర్రావుకాదు—నే చెప్పనా?" అన్నాడు నవ్వుతూ చివరికి.

అతని ప్రవర్తనలోని యీ హఠాత్పరిణామానికి—అతని యీ యేకవచన ప్రయోగానికి శంకరానికి చాలా ఆశ్చర్యం కల్గింది. ఒకవేళ కొద్దిగా మతి చలించిన విద్యాధికుడేమోననుకొని 'చెప్పు' అన్నాడు తాను కూడా యేకవచన ప్రయోగం చేస్తూ.

"దీర్ఘ నాశిక"

అతని యీ మాటలను విన్న శంకరం ఆశ్చర్యంలో మునిగిపోయాడు. అతను నవ్వుతూ శంకరంవైపే చూస్తున్నాడు. ఆ నవ్వు శంకరానికి చిరపరిచితంలాగానే కనిపించింది. శంకరం గబగబా బాల్యస్మృతులను జ్ఞాపకం తెచ్చుకోసాగాడు. అవును. తనకు బాగా గుర్తు. తనపేరు 'దీర్ఘనాశికే'యీ పేరునుఎంతో ఆలోచించి తనకు తన ప్రియ స్నేహితుడు యిచ్చాడు. అతను తనను 'దీర్ఘనాశికా' అని తప్ప పేరుపెట్టి యెప్పుడూ పిలిచేవాడేకాదు. అప్పుడతనట్లా అన్నాడని కోపమొచ్చి ఏం చేయలేక యేడిచేవాడు. అయినా అతనట్లా పిలవటం మటుకు మానలేదు. తను మూడవఫారం చదివేటప్పుడనుకుంటా — వాళ్ల నాన్నకు బెజవాడనుండి బదిలీ అయింది. ఆ తర్వాత కొన్నాళ్లపాటు అప్పుడప్పుడు అతన్ని జ్ఞాపకంతెచ్చుకొని తనలోతాను నవ్వుకొనేవాడు. అతను లేనందువల్ల తనకు మొదట్లో కాస్త బాధకల్గినా కాలక్రమేణా అతన్ని మర్చిపోగల్గాడు. అతని పేరేమిటబ్బా!"

ఆలోచిస్తూ—ఆలోచిస్తూ శంకరం మళ్లీ ఆ వ్యక్తివైపు చూచాడు. అతనింకా అట్లాగే శంకరంవైపు చిరునవ్వుతో చూస్తున్నాడు. శంకరానికి తన మీద తనకే కోపమొచ్చింది, 'ఇదేమిటి నా జ్ఞాపకశక్తి యిరవై మూడేళ్లకే యిట్లా ఏడిసింది. అనుకొని హఠాత్తుగా యేదో గుర్తుకువచ్చి 'వురేయ్ మధూ' అని అది హోటలనైనా గమనించకుండా పెద్దగా అరచి అతన్ని కావలించుకున్నంత పని చేశాడు.

"ఇప్పటికి గుర్తుపట్టావన్నమాట" అన్నాడు మధు.

"అబ్బాయ్! నువ్వు చాలా మారిపోయావురా! అసలు చిన్నప్పుడు చూసినవాళ్లెవరూ యిప్పుడు నిన్ను గుర్తుపట్టలేరు." అన్నాడు శంకరం తప్పు తనదేమీ లేదనీ—మారిపోవటం అతని తప్పేననీ ధ్వనింపజేస్తూ.

"అది సరేగాని—నిన్నుమటుకు ప్రపంచంలో యే మూల, యే పరిస్థితుల్లోనున్నా తేలికగా గుర్తుపట్టేయవచ్చు" అన్నాడు మధు భావగర్భితంగా అతని ముచ్చటైన ముక్కువైపు చూస్తూ. శంకరం కొద్దిగా సిగ్గుపడ్డాడు.

హఠాత్తుగా మధు 'ఒరేయ్ శంకరం. మనం తర్వాత తీరికగా మాట్లాడుకోవచ్చునుగానీ—త్వరగా లే. ఇవ్వాళ ఒకడి మక్కెలు విరగ్గొట్టి, యేకీలు కాకీలు తీసి, వాడి భరతం పట్టాలి' అన్నాడు కోపంతో.

"ఎందుకురా బాబూ! ఎందుకంత కోపం? ఎవరిని చెప్పు?" అన్నాడు శంకరం నవ్వుతూ.

"నిజంరా. నవ్వులాటకాదు. మా శారదలేదూ! అది ప్రైవేటుగా మెట్రిక్‌కు చదువుతోందిలే. ఏవడో కొంటెవెధవ ప్రతిరోజూ క్రమం తప్పకుండా దాన్ని యిక్కడనుండి స్కూలుకు, స్కూలునుండి యిక్కడికీ దింపి మరీ వెళ్తున్నాడట. ఇవ్వాళ వాడి పని పట్టాలిరా" అన్నాడు మధు.

శంకరం గుండె గుభేల్‌మంది. "అయితే ఆ అమ్మాయి నీ శారదేనన్నమాట. అందుకే నన్నిట్లా బందీనిచేసి తనవెంట తిప్పుకుంటోంది. శారద నన్ను గుర్తుపట్టివుండదు. గుర్తుపట్టేవుంటే తన మీద యిటువంటి ఫిర్యాదే చేసివుండేదికాదు" అనుకొని యెందుకైనా మంచిదని "ఒరేయ్ నాకు అర్జంటు

టు పనుంది. వాడి సంగతేదో నువ్వేచూడు—నేను కూడా ఎందుకు'' అని తప్పుకొందామనుకొన్నాడు గాని మధు అతన్ని వదలిపెట్టక '' నువ్వు కూడా వుంటే మంచిదిరా ! నాకు కొంత ధైర్యంగా కూడా వుంటుంది'' అని అతని రెక్క పట్టుకొని బస్ స్టాప్‌వైపుగా లాక్కుపోయాడు.

తన ''బాడీగార్డు''కోసం ఒళ్లంతా కళ్లు చేసుకొని యెదురుచూస్తున్న శారద తన అన్న అతన్ని రెక్క పట్టుకొని రావటంచూసి విస్తుపోయింది. ''అరే ! నాకు తెలియకుండానే—నేను చెప్పకుండానే అతన్నెట్లా తెలుసుకోగల్గాడు'' అనుకొని ఆశ్చర్యపోయింది.

''అమ్మాయ్ ! వాడొచ్చాడా ?'' అన్న అన్నగారి ప్రశ్నవిన్న శారద ''దయచేసి చెప్పాడ్డు'' అన్నట్లు యేడుపుముఖంతో తనవైపు చూస్తున్న శంకరం మీద జాలి తలచి, కాస్సేపు యేదో ఆలోచించి 'లేదు'

(91-వ పేజీ చూడండి)

అన్నట్లు తలవూపి, "యీయనెవరు ?" అన్నట్లు మధువైపు చూసింది.

"మన శంకరమే ! చిన్నప్పుడు మనందరం కలిసి ఆడుకునేవాళ్లంకదూ ! నువ్వప్పుడు చాలా చిన్న దాని విలే ! మరిచిపోయుండవచ్చు ! 'ఒరేయ్ ! మా శారదరా' ! అని మధు ఒకరికొకరిని పరిచయం చేశాడు. ఇన్నాళ్లకు, మొదటిసారిగా ఆ నాలుగు కళ్లూ కలుసుకొన్నాయి. ఇద్దరి ఆలోచనలూ సుమారు పది సంవత్సరాలు వెనక్కు పోయాయి.

ఆరోజులే వేరు. అటువంటి రోజులు మళ్లీ యెప్పుడూ రావు. చిన్నప్పుడు శారదకు శంకరమంటే యెంత యిదో ! క్షణమయినా అతన్ని విడువకుండా అతనివెంటే తిరుగుతూ వుండేది. ఆటల్లోకూడా శారద శంకరం జట్టే. ఎప్పుడైనా మధు కోపంతో శారదను కొట్టటానికివస్తే, శారద భయంతో పరుగెత్తుకుంటూవచ్చి "శరణు—శరణు" అంటూ శంకరం వెనుక నిలబడేది ధైర్యంగా.అతని వెనుకవుంటే చాలు, తనకేమీ భయంలేదని ఆ పిచ్చిపిల్ల నమ్మకం కాబోలు. ఇంతలో ఒగర్చుకుంటూ పరుగునవచ్చి 'లేవరా ! లే ! ఇవ్వాళ్ల దాన్ని చీరెయ్యాలి' అంటున్న మధుతో శంకరం యుద్ధం చేసేవాడు.ఆ యుద్ధంలో మధు వోడిపోయేవాడు. అంతవరకు సంతోషంతో కేరింతాలు కొడుతూండే శారద, మధును క్రింద పడదోసి, పైన కూర్చున్న శంకరం వీపుమీద ఒకటి అంటించి పారిపోయేది. అప్పుడు శంకరానికి తగని కోపమొచ్చి, వాడినొదిలేసి శారదవెంట పరుగెత్తేవాడు. అబ్బ ! చిన్నప్పుడు శారద యెంత వేగంగా పరుగెత్తేదో ! శంకరాన్ని యింటిచుట్టూ పరుగెత్తించి, ముప్పతిప్పలు పెట్టేది. అయినా శంకరం పట్టుదలగా ఎట్లాగో చిట్టచివరకు శారదను పట్టుకొనేవాడు. అతని చేతుల్లో పట్టుపడ్డ శారద, తన విశాలమైన కళ్ళతో అతనివైపు జాలిగొలిపేటట్లు చూస్తూ, 'యింకెప్పుడూ నిన్ను కొట్టనుగా ! మరి నన్నేం చెయ్యకేం' అంటూ గట్టిగా రెండు చెంపలూ వేసుకొంటుంటే శంకరం కోపం 'టవ్'మని యెగిరిపోయేది. 'కొంటెపిల్లా' అని నవ్వుతూ శారద బుగ్గను అతిసున్నితంగా గిల్లేవాడు శంకరం. నొప్పేమీ లేకపోయినా 'అబ్బ' అని అతను గిల్లినచోట చెయ్యి పెట్టుకొనేది శారద అతని కళ్ళల్లోకి చూస్తూ.

గతమంతా ఒక్కసారి స్మృతిలోకి రాగానే యేదో లోకంలోనున్న శారదచెయ్యి అప్రయత్నంగా ఆమె చెంపమీదకు వెళ్లింది. ఇంతలో 'బస్' వచ్చి పెద్దగా లొడ చేసుకొంటూ ఆగిన చప్పుడుకు యీ లోకం లోకివచ్చి, శంకరం తనను చూసి చిరునవ్వు నవ్వుతుండటం గమనించి, కొంచెం సిగ్గుపడి గభాల్న చెంపమీది చేతిని తీసేసుకొంది శారద వచ్చే నవ్వును బలవంతాన ఆపుకొంటూ.

మధుకు వీళ్ల భాగోతమేమీ పట్టలా. అతను, 'వాడెప్పుడొస్తాడా ? అసలు వాడెట్లా వుంటాడు ? తనకంటే బలవంతుడా ? ఎంత బలవంతుడైనాసరే శంకరం కూడా వున్నాడుగదా ! ఇద్దరం కలిసి వాడికి బుద్ధి చెప్పలేమా ?' అని ఆలోచిస్తున్నాడు.

"అమ్మాయ్ ! ఇంక యివ్వాళ వాడు రాడేమోలే ! ఈరోజున వాడి జాతకం బాగుంది. ఇంక నువ్వు మ్కాలుకెళ్లు" అన్నాడు మధు కాసేపు చూసి.

"అవును. ఇవ్వాళ నా జాతకం బాగుంది" అనుకున్నాడు శంకరం మనస్సులో. అయినా శారద పొరపాటున నోరు జారుతుందేమోనన్న భయం ఒకపక్క పీకుతూనేవుంది.

"ఇంకేం వెళ్తానన్నయ్యా ! టైముకూడా అయిపోయింది. రా యింటికిపోదాం" అంది శారద మధుతో శంకరం వైపుచూస్తూ.

"నేను యీ బస్‌లో వెళ్తారా" అంటున్న శంకరం చెయ్యి పట్టుకొని "ఒరేయ్! మనం యెన్నాళ్లకెన్నాళ్లకు కలిశాం ! ఎన్ని సంగతులు మాట్లాడుకోవాలి ! రారా మాయింటికి పోదాం" అని తమతోపాటు వాళ్లింటికి తీసికెళ్లాడు మధు.

ఇద్దరు ప్రియస్నేహితులూ తమ చిన్ననాటి సంగతులూ, తమ ప్రస్తుత పరిస్థితులూ మొదలైనవన్నీ మాట్లాడుకుంటున్నారు. ఇద్దరూ ఒకటో క్లాసునుండి మూడో ఫారంవరకు కలిసే చదువుకున్నారు. ఇద్దరికీ చిన్నప్పుడు ప్రాణస్నేహం. ఆతర్వాత మధూవాళ్ల నాన్నకు బెజవాడనుండి యెక్కడికో బదిలీఅవటంవలన యిద్దరి స్నేహమూ తెగిపోయింది. ఆరోజున అనుకోకుండా శారదమూలంగా యిద్దరూ కలుసుకొన్నారు.

మధుతో మాట్లాడుతున్నాడన్నమాటే గాని, శంకరం మనస్సంతా శారదమీదే వుంది. చిన్నప్పటింతో అల్పరిచేస్తూ, "చిలిపి పిల్ల" అని అందరిచేతా అనిపించుకున్న శారద యిప్పుడు చాలా మారిపోయింది. అవును ! ఎందుకు మారిపోదు. అప్పుడు శారదకు ఆరేళ్లో, యేడేళ్లో వుండేవి. ఇప్పుడు సుమారు పది హేడు. అబ్బ యేమి వయస్సు, యేమి అందం ! ఆ అందాన్ని యే విధంగా వర్ణించాలో అతనికి తెలియలేదు."

ఈ ఆలోచనలలోనున్న శంకరం మధువేసే ప్రశ్నలకు అన్యమనస్కంతో జవాబు లిస్తున్నాడు.

"ఓరేయ్ ! నీకు పార్వతి గుర్తుందా ? ఒకసారి ఆ అమ్మాయిని ఆటల్లో మనం యేడిపించామని మన మీద డ్రిల్లుమాస్టారితో రిపోర్టుచేస్తే ఆయన మనిద్దర్నీ పేంబెత్తంతో కొట్టాడు" అన్నాడు మధు.

"గుర్తుంది' అన్నాడు శంకరం యేదో ఆలోచిస్తూ.

"నువ్వు యేమన్నా మారావా ? లేకపోతే చిన్నప్పటిలాగానే అమ్మాయిలను యేడిపిస్తున్నావా ?"

"ఊ...."

"వాళ్ల వెనకాలే తిరుగుతున్నావా ?"

"ఊ...."

ఇద్దరికోసమూ కాఫీలు తీసుకువచ్చిన శారద వీళ్ల సంభాషణవింటూ విరగబడి నవ్వసాగింది. మధుకూడా నవ్వాపుకోలేకపోయాడు. వాళ్లిద్దరూ యెందుకు నవ్వుతున్నారో తెలియకపోయినా శంకరం వాళ్లననుసరించాడు.

"ఒరేయ్ దీర్ఘనాశికా ! ఏదో ఆలోచిస్తూ సమాధానాలు సరిగ్గా యివ్వవేం ? అసలు నువ్వేమాలోచిస్తున్నావంట" అన్నాడు మధు కాఫీ త్రాగుతూ.

"నేనేమీ ఆలోచించటంలేదుగాని నువ్వు దయచేసి ఆ పేరుతో మాత్రం పిలవొద్దు. ఆడపిల్ల దగ్గర పరువు తీస్తావేంరా సన్నాసీ" అన్నాడు శంకరం నవ్వుతూ.

"అబ్బాయిగారి కింకేం పనుంది. ఎవరో అమ్మాయినిగురించే ఆలోచిస్తుండాలి. లేకపోతే అంత పరధ్యాన్నమేంటి" అంది శారద కల్పించుకొని శంకరం వైపు చూసి దోరనవ్వుతో.

"శారద మాట్లాడుతుంటే కోటి వీణలు ఒక్కసారి మ్రోగుతున్నట్లనిపించింది శంకరానికి. కొద్దిగా సిగ్గుపడి 'అబ్బే ! అదేం లేందండి" అన్నాడు శారద వైపు తిరిగి.

"ఏమండోయ్ ! నేను మీకంటె చిన్నదాన్ని. అదీగాక చిన్నప్పటి పరిచయం కూడా వుంది. కాబట్టి దయచేసి నన్ను 'అండీ' అని మాత్రం సంబోధించకండి" అంది శారద.

"ఎంతయినా మనస్నేహం చిన్నప్పటిదేగా ! అదీగాక మీరుకూడా నన్ను మర్యాదగా పిలుస్తున్నప్పుడు నేను మిమ్మల్ని యేకవచన ప్రయోగం చెయ్యటం...."

"ఇది మరీ బాగుంది ఎంత చెడ్డా మీరు నాకన్నా పెద్దవాళ్లుగా. అందుకనైనా మిమ్మల్ని నేను మర్యాదగా పిలవాలి" అంది శారద అతన్ని మధ్యలోనే ఆపేసి.

"ఐతే నేను చెడ్డవాడినన్న మాట"

"అనెవరన్నారూ"

"ఇప్పుడనలా"

ప్రేమించిన పడతి

(83-వ పేజీ తరువాయి)

ఒకరు ఏమండోయ్! చూశారా-మొన్న మా పెరటి దొడ్లో తవ్వుతూంటే ఏకాలం నాటివో టెలిఫోన్ తీగెలు కనిపించాయి. అంటే మా పూర్వీకులు టెలిఫోన్ ఉపయోగించేవారన్న మాట.

మరొకరు: మా పెరట్లో టెలిఫోన్ తీగెలు కనుపించలేదు. మా పూర్వీకులు మీ వాళ్ళకన్నా గొప్పవాళ్ళు. వైర్లెస్ వాడేవారు.

* * *

ఒకరు—తెల్లవారిన తర్వాత అందరు తలో ప్రక్కకుపోతారు-ఎందుకనో?

మరొకరు—ఏ మీ లేదు—అందరూ ఒక ప్రక్కకే పోతే బరువు ఎక్కువై భూమి ఒరిగిపోతుందని.

మందలపర్తి భుజంగరావు (భీమవరం)

"నేనేమీ అనలా"

"ఒరేయ్ ! నువ్వు చాలా మంచివాడివేలేరా ! ఆ సంగతి నీ ముఖమే చెప్తోంది. ఇంక వాదం చాలించండి" అన్నాడు మధు నవ్వుతూ.

అనుకోకుండా తామిద్దరూ యీ విధంగా మాట్లాడుకున్నందుకు యిద్దరూ సిగ్గుపడ్డారు.

ఆ తర్వాత శంకరం వాళ్ళింటి కెప్పుడూ వెళ్లలేదు గాని, శారద మాత్రం అప్పుడప్పుడు బస్‌లోనో, బస్ స్టాప్‌లోనో, గుళ్ళోనో కనబడేది. ఇద్దరూ కళ్ళతోనే యేమోమో మాట్లాడుకొనేవారు.

గతమంతా తల్చుకొంటున్న శంకరానికి కన్నీళ్లతో దిండంతా తడిసిపోయింది. "తాను శారదనెంతగా ప్రేమిస్తున్నా, ఆ సంగతి ఎవరితోనూ చెప్పలేదు. ఒకవేళ చెప్పినా తాను నవ్వులపాలు కావలసిందే తప్ప లాభం శూన్యం. తాను శారదకు తగిన వాడు కానని అందరి అభిప్రాయమూనేమో ! నిజం కూడా అంతేనేమో ! అయినా, శారద ప్రవర్తనమబట్టి, ఆమె చూపులనుబట్టి శారద కూడా తనను ప్రేమిస్తోందేమోనని అనుమానంగావుంది. ఒకవేళ శారద కూడా యిదేవిధంగా తనలాగానే బాధపడ్డదేమో

ప్రేమించిన పడతి

లోనే యిముడ్చుకొని, చెయ్యగల్గిందేమీలేక మిన్నకుండేమో...."

ఈ ఆలోచనలతో తెల్లవార్లూ నిద్ర పట్టలేదు శంకరానికి. "నేను శారదను యింత యిదిగా యెందుకు ప్రేమించాలి. ప్రేమించటం తప్పా ! నా జీవితమంతా శారదా నామస్మరణతోనే గడపాలా! 'ప్రేమ ఫలమే ఖేదమా ?'" అనుకున్నాడు శంకరం.

* * *

మధు వచ్చిన మూడోనాటి సాయంత్రం, అతన్ని సాగనంపటానికి స్టేషన్‌కెళ్లాడు శంకరం. బండి బయలుదేరటానికి యింకా టైముంది. మధు సిగరెట్ కాలుస్తూ, "ఒరేయ్ శంకరం దేముని దయవల్ల మా శారదకు యీ సంబంధం ఖాయమైనట్లే. నేను కూడా త్వరలోనే వివాహమాడబోతున్నాను. నీక్కూడా యేవో సంబంధాలొస్తున్నాయటగా ! నిన్ను నీ అమ్మగారు అన్నారులే. కాని నువ్వు' నేనసలు పెళ్లి చేసుకోననీ, సంబంధాలేవీ చూడవద్దనీ అంటున్నావటగా. నీ అమ్మగారు నిన్నుగురించి చాలా బెంగెట్టుకొంటున్నారు. అయినా నువ్విట్లా అయిపోతున్నావేంటి ! కొంపదీసి ప్రేమలోగాని పడలేదు గదా ! ఇంకా యెన్నాళ్లు యిట్లా బ్రహ్మచారిగా పడి వుంటావు ? ఎవర్నో ఒకర్ని కట్టుకో. నీ, అమ్మగ మనస్సు కాస్త కుదుటపడుతుంది" అని ఒక చిన్న ఉపన్యాసం యిచ్చాడు.

అతని యీ ఉపన్యాసం ఏంటుంటే శంకరానికి చిర్రెత్తుకొచ్చింది. "ఏడిశావులేరా" అని మనస్సులో అనుకొని, ఏడవలేక చిన్న నవ్వొకటి పారేశాడు చిరుమోనంగా శంకరం.

ట్రయిను వేగంగా ముందుకు తీసుకుపోతుంటే మధు చివరిసారిగా "ఒరేయ్ తప్పకుండా పెళ్లి చేసేసుకో. నన్ను మాత్రం పిలవటం మరచిపోకు సుమా" అని హెచ్చరిస్తూ వెళ్లిపోయాడు. శంకరం భారంగా యింటివైపు నడిచాడు.

శంకరం యింకా నిద్రపోవటం లేదని గ్రహించిన వాళ్లమ్మ "ఏరా ఆ అబ్బాయి వెళ్లిపోయాడా" అంది.

"ఆ...."

"మధ్యాహ్నం మనింటి కొచ్చాడులే. వాళ్ల చెల్లెలికి యేదో సంబంధం వుంటే చూసిపోదామని వచ్చాట్ట. ఆ అమ్మాయిని నువ్వుకూడా చూశావటగా ! బాగుంటుందా ?"

అసలే చిరాకుగా వున్న శంకరానికి యీ మాటలతో కోపమొచ్చింది. అయినా "అమ్మ గదా అని తమాయించుకొని "యేం బాగులే! ఏడ్చినట్టుంటుంది యింతలావుగా" అన్నాడు. ఆతర్వాత 'యింత మాట యెట్లా అన్నానా' అని తనకే ఆశ్చర్యమేసింది. "శారదంటే నా కెందు కింత కోపమొచ్చింది. పాపం ఆ అమ్మాయేంచేస్తుంది" అనుకున్నాడు మళ్లీ శంకరం.

"అయితే ఆ అమ్మాయి అంత బాగుండదన్న మాట. మరి అతను ఆ అమ్మాయిని గురించి తెగ పొగిడేశాడే ! నేనప్పుడే అనుకున్నాలే ఆ అమ్మాయి అతను చెప్పినంత బాగుండదని. అయినా 'ఫోటో'లో బాగానేవుంది కదరా ! అయితే రేపే వాళ్లకి వుత్తరం రాస్తానుండు''మీ అమ్మాయి మా వాడికి నచ్చలేదుట'''అని....

ఆమె యీ విధంగా అంటుంటే శంకరానికి మతి పోయినట్లయి "యేమిటే నువ్వనేది" అని పాలికేక పెట్టాడు.

"ఏం లేదురా ! ఆ అమ్మాయి నీకు కూడా నచ్చిందనీ, నన్నొకసారివచ్చి పిల్లను చూసివెళ్లమనీ ఆ అబ్బాయి చెప్పి వెళ్లాడు. నీకు నచ్చనప్పుడు నేను కూడా వెళ్ళిచూడటమెందుకంట దండుగ. వుత్తరం రాసిపారేస్తే పోనూ"

శంకరం ఈ దెబ్బకు తట్టుకోలేకపోయాడు. గుడ్లు లప్పగించి తల్లివంక చూడసాగాడు.

అతని వైఖరి చూచి ఆ తల్లి కంగారుపడలేదు. నవ్వుకొంది.

"పిచ్చినాయన" అనుకొంది.

"నీకు ఇష్టంలేదు కనుక చూడను...."

"అమ్మా" అన్నాడు శంకరం.

"ముహూర్తం పెట్టేస్తానులే" అంది ఆ తల్లి.

అందానికి మంచిదారి

మీ జీవితి విజయాలకు అందం అవసరం. గ్లోరియా అనే సౌందర్యభూషణాన్ని ముఖానికి వ్రాసి తుడిచినంతలో, మంచి కాంతిని, చక్కటి అందాన్ని వెంటనే తెస్తుంది. మీ అందం, దినదినాభివృద్ధికి, నెలకు అర్ధమం కొన్నిసార్లు అయినా గ్లోరియాను వాడండి. ముఖంమీద మచ్చలను, మచ్చలను, ముడతలను నమ్మకంగా పోగొడుతుంది. గ్లోరియా యొక్క సౌందర్యభూషణశక్తివల్ల మీ ముఖములోని, అసహ్యమయిన మందిరూపును పోగొట్టి, ఆకర్షణీయమైన లేతదనాన్ని తెస్తుంది. మొదటి పూతలోనే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్ని యిస్తుంది. ఒకసారి వాడిచూస్తే, మీ రెప్పడూ విడువగు.

అన్ని షాపుల్లోను దొరకును.

JANITA PRODUCTS, ELURU, ANDHRA.

బిషప్ న్యూటన్ ప్రఖ్యాతి ప్రవచనమునందు గట్టి నమ్మకముతో మేము అదే విధముగా నడుచుకొన మా సేవ నంకితముచేయ సంకల్పించితిమి :

"రాజ్యములు గాని, రాజ్యకూటములు గాని, ప్రభుత్వ రంగంలోని కంపెనీలు గాని, ప్రైవేటు కంపెనీలు గాని, చిత్తశుద్ధి లేనిదే బహు కాలము వృద్ధినొందలేవు. చిత్తశుద్ధి మనకు—ప్రశాంతము, శ్రేమ జీవనము, మిత వ్యయము, వినయము, నిజాయితీ, నియబద్ధము, దయ, ధర్మము, దౌర్బల్యక్తి, భగవద్భీతి బోధించును."

ది హిందూస్థాన్ ఐడియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

(ఇండియాలో 1935 లో స్థాపింపబడినది)

ప్రధాన కార్యాలయం :

పోస్టు బాక్సు నెం. 144, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

వ్యాపార వివరములు : అగ్ని - నౌక - మోటారు - వ్యక్తి ప్రమాదాలు - ఫైడిలిటీ - హామీ - రవాణాలో నుండే రొఖం వగైరా భీమా వ్యాపారములు.

కార్యాలయములు : అహమదాబాద్, బెజవాడ, బెంగుళూరు, బొంబాయి, కోయంబతూరు, కాకినాడ, ఖమ్మంమెట్టు, మద్రాసు, మచిలీపట్నం, పాండిచ్చేరి, పోర్బందర్, రాజకోట, సూరత్, విజయనగరం.

ఎస్. రామాచార్, జనరల్ మేనేజరు.

(26 వ సంవత్సరము ప్రజాహిత సేవ చేయుచున్న సంస్థ)